


www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా


# గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచండి



**పెద్దవడుగూరు,జూన్30.అక్షర టైమ్స్:-** పంచాయతీని అపరిశుభ్రంగా కాకుండా పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే జే.సీ ప్రభాకరరెడ్డి ప్రజలకు సూచించారు. పెద్దవడుగూరు లో ఆయన మంగళవారం పర్యటించి శుభ్రతపై ఆరాతీశారు. గంగమ్మ ఆలయం నుంచి ఆయన వైఎస్ఆర్ విగ్రహం వరకు నడుచుకుంటూ డ్రైనేజి కాలువలు, శుభ్రతపై పర్యవేక్షించారు. గ్రామంలో చెత్తను బయట వేయకుండా మీకు ఇచ్చిన బుట్టలోకి వేయాలని రోడ్లపైకి వేయడం వల్ల అపరిశుభ్రంగా మారి రోగాలు దరిచేరుతాయని దయచేసి చెత్తను రోడ్లపైకి వేయకూడదని చెప్పారు. అధికారులే కాకుండా ప్రజలు కూడా సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలని తెలిపారు. అనంతరం ప్రధాన రోడ్డు వెంబడి ఉన్న పలు దుకాణ యజమానులకు చెత్తను వేయకుండా చూడాలని చెప్పారు. ఆయన వెంట తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాజకీయ పార్టీలకు సంబంధం లేదు.. జే.సీ, పెద్దారెడ్డికే వార్:**

తెదేపా వైకాపా పార్టీలకు ఎలాంటి సంబంధం లేదు జే.సీ ప్రభాకరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిల మధ్యనే వార్ ఉంటున్నదని మాజీ ఎమ్మెల్యే జే.సీ ప్రభాకరరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పెద్దవడుగూరుకు వచ్చిన సందర్భంగా ఈవ్యాఖ్యలు చేశారు. మండలంలోని వైకాపా, తెదేపా, జనసేన, భాజపా పార్టీ నాయకులతో నాకు ఎలాంటి శత్రుత్వం లేదని కేవలం పెద్దారెడ్డి మధ్యనే నాకు వైరం ఉందని తెలిపారు. పెద్దారెడ్డి వెంట ఎవరూ వచ్చినా వదిలిపెట్టే ప్రసక్తేలేదని ఆయన స్వయంగా ఒక్కడే ప్రధాన వీధుల్లో తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ వ్యాపారస్తులకు చెత్తబుట్టలోనే వేయాలని రోడ్డుపై వేయరాదని అలావేస్తే సహించబోనని చెప్పారు.

# గో బ్యాక్ ధర్మేంద్ర ప్రధాన్

**అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి**

**సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై ఫీజులు భారం తగ్గించాలి**

**అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి**



**అనంతపురం,జూన్30.అక్షర టైమ్స్:-** అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ కు జులై 1వ తేదీ మంగళవారం వస్తున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గారు గో బ్యాక్ తో ఎస్ఎఫ్ఐ పత్రిక విలేఖరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షుడు తరిమెలగిరి మాట్లాడుతూ.. జులై 1వ తేదీ అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ కి రావడానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధానికి ఎటువంటి అర్హత లేదన్నారు. దేశంలో అత్యధిక వెనకబడిన వర్షపాతం తక్కువ ఉన్న రెండవ ప్రాంతం అనంతపురం జిల్లా ఇలాంటి అనంతపురం జిల్లాలో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దానికి ప్రత్యేక నిదర్శనం కేంద్ర బడ్జెట్ సందర్భంగా అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ కి కేటాయించాల్సిన 100 కోట్ల బడ్జెట్ను ఇప్పటివరకు సంపూర్ణంగా కేటాయించకపోవడం, అరకొర నిధులతో కేటాయించి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై ఫీజులు బారాలు మోపుతూ విద్యార్థుల నుంచి హాస్టల్, అకాడమిక్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ ప్రభుత్వ విద్యను ప్రైవేటు విద్యగా మార్చే ప్రయత్నం కేంద్ర విద్యా శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, యూనివర్సిటీలో అన్ని డిగ్రీ, పీజీ కోర్సులను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అరకొర కోర్సులు ప్రారంభించి నిధుల కొరత ఏర్పాటు చేసి విద్యార్థుల నుంచి లక్షలు వసూలు చేయడం సరైన విధానం కాదన్నారు. అదే కాకుండా ప్రస్తుతం ఖాళీగా ఉన్న అన్ని విభాగాలకు ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న విద్యార్థులు అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. దానితోపాటు అనంతపురం నుంచి సెంట్రల్ యూనివర్సిటీ కు ప్రత్యేకమైన ఆర్టీసీ బస్సు నడపాల్సిన అవసరం ఉంటుందని, అనేక సమస్యలు నడుమ అనంతపురం సెంటర్ విద్యార్థులు విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి యూనివర్సిటీలో కనపడుతుందన్నారు. అంతేకాకుండా నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి కారణమైన ధర్మేంద్ర ప్రధాని రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బంగి శివ, సూర్య ప్రకాష్, వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రషీద్, నవీన్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు జాకీర్, వంశి, రజిత, భాస్కర్, యశ్వంత్, పరమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పంపనూరు క్షేత్ర అభివృద్ధికి తొలి విరాళం అందజేసిన పరిటాల సునీత

**మొదటి విడతగా రూ.6.70కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**


**దాతల విరాళాల సేకరణను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఎలాంటి అవకవతలకు తావు లేకుండా స్కానర్ ఏర్పాటు**

**మొదటి రోజే రూ.10లక్షల విరాళాలు..**

**ప్రత్యేకంగా అభినందించిన సునీత**





**అనంతపురం,జూన్30.అక్షర టైమ్స్:-** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తొలి విరాళాన్ని అందజేశారు. వేలాది మంది భక్తులతో నిత్యం ఆధ్యాత్మిక వాతావరణం కనిపించే పంపనూరు క్షేత్రంలో పలు భవనాల నిర్మాణం, ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉంది. అయితే ఇందుకు భారీ స్థాయిలో నిధులు కావాల్సి ఉందని ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంటనే దేవాదాయశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ప్రభుత్వం రూ.14.20 కోట్లు నిధులను మంజూరు చేసింది. మొదటి విడతగా 6కోట్ల 70లక్షల రూపాయలు విడుదల చేస్తూ పనులు ప్రారంభించడానికి అనుమతులిచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద మొదటి విడతగా 1కోటి 34 లక్షలు అవసరం ఉన్న నేపథ్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఆలయ అభివృద్ధి కోసం మొదటి విరాళాన్ని ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఆలయం కోసం దాతలు, ప్రజలు ముందుకొచ్చి తమ వంతు విరాళాలు అందించడం ప్రారంభించారు. అయితే ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నేరుగా దేవాలయానికి సంబంధించిన అకౌంట్ లో జమ అయ్యేలా స్కానర్ ద్వారా చెల్లింపులు చేపట్టారు. ఈ స్కానర్ ద్వారా ఎమ్మెల్యే సునీత తొలి విరాళాన్ని అందించారు. తొలి రోజే రూ.10లక్షల రూపాయలు విరాళాల్ని దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాతలను ప్రత్యేకంగా అభినందించారు. విరాళాలు నేరుగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్యాంకు ఖాతాకు జమయ్యేలా చేశామన్నారు. మన దేవాలయాన్ని మనమే అభివృద్ధి చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని.. ఆలయ ప్రాశస్త్యం కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఉండే విధంగా పనులు జరుగుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# జిల్లా యోగాసన పోటీల్లో శాంతి ఆనంద విద్యార్థుల విజయఢంకా

**యోగాసన పోటీల్లో శాంతి ఆనంద పాఠశాలకు మూడు మెరిట్ విజయాలు**

**ఒక ప్రథమ స్థానం, ఒక ద్వితీయ స్థానం, ఒక తృతీయ స్థానం -- ప్రతిభతో మెరిసిన చిన్నారులు**





**ముదిగుబ్బ,జూన్30.అక్షర టైమ్స్:-** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని శ్రీ వివేకానంద యోగా థెరపీ ఇన్స్టిట్యూట్లో ఇటీవల నిర్వహించిన 6వ శ్రీ సత్యసాయి జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో ముదిగుబ్బకు చెందిన శాంతి ఆనంద పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకొచ్చారు ఈ పోటీల్లో పాఠశాల విద్యార్థులు వివిధ యోగాసన విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఎం. రుచిత (తండ్రి: ఎం. సురేష్) సబ్ జూనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి మెరిట్ సర్టిఫికెట్ అందుకుంది. తన అద్భుత ప్రదర్శనతో న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకొని పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చింది. పి. సుప్రీత్ సాయి (తండ్రి: నరేష్) సబ్ జూనియర్ విభాగంలోని ట్విస్టింగ్ బాడీ ఇండివిడ్యువల్ పోటీలో ద్వితీయ స్థానం సాధించి మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అలాగే ఫార్వర్డ్ బెండ్ ఇండివిడ్యువల్ విభాగంలో తృతీయ స్థానం సాధించి మరో మెరిట్ సర్టిఫికెట్ను కైవసం చేసుకున్నారు. తన అద్భుత ప్రదర్శనతో న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకొని పాఠశాలకు గౌరవాన్ని తీసుకొచ్చాడు అదేవిధంగా మరో ఇద్దరు విద్యార్థులు ఎస్. లక్ష్మి నాథ ఆచారి, పూజశ్రీ సబ్ జూనియర్ విభాగంలోని ఫార్వర్డ్ బెండ్ ఇండివిడ్యువల్ పోటీలో పాల్గొని పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను ప్రాజెక్ట్ డైరెక్టర్ హెల్గా శాంతి, ఫ్యాన్సిస్కా, స్కూల్ హెడ్మాస్టర్ బొగ్గు రాజశేఖర్, స్కూల్ ప్రెసిడెంట్ చంద్రమోహన్, యోగ శిక్షణకారిణి బొగ్గు ప్రభావతి రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, యోగాపై నిరంతర సాధన, క్రమశిక్షణే కారణమని వారు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి యోగాసన పోటీల్లో కూడా రాణించి శాంతి ఆనంద పాఠశాలకు, ముదిగుబ్బ మండలానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో శాంతి ఆనంద పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

# ఖరీఫ్‌కు రైతులకు ఊరట సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు



**రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి: తుమ్మల మనోహర్**

**రైతులందరికీ సరిపడా విత్తనాలు ఇవ్వాలని వ్యవసాయ శాఖకు వినతి**



**ముదిగుబ్బ,జూన్30.అక్షర టైమ్స్:-** ఖరీఫ్ సీజన్‌ను పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలంలోని ఉప్పలపాడు, పీసీ రేవు పంచాయతీల పరిధిలోని రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తన కాయలను మంగళవారం పంపిణీ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తుమ్మల మనోహర్, పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల కన్వీనర్ అశ్వర్థ రెడ్డి పాల్గొని రైతులకు విత్తన కాయలను అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ ఉప్పలపాడు, పీసీ రేవు పంచాయతీల పరిధిలో సుమారు 1,600 మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు సరిపడా సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఇంకా విత్తన సబ్సిడీ కోసం నమోదు చేసుకోని రైతులు వెంటనే సంబంధిత గ్రామ సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని నాణ్యమైన విత్తనాలతో సాగు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, జయరాములు, నరసింహులు, అనిల్ కుమార్, ఓబుళనాయుడు, రామాంజి, వెంకటరమణ, రామసుబ్బారెడ్డి, బీజేపీ నాయకుడు ఆదినారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాశాఖమంత్రి నారాలోకేష్ చేతులమీదుగా ప్రతిభ అవార్డు అందుకుంటున్న జయశ్రీ



**పెద్దవడుగూరు,జూన్30.అక్షర టైమ్స్:-** పెద్దవడుగూరులోని కస్తూర్భాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో ఈఏడాది పదోతరగతిలో అత్యంత ప్రతిభ చాటిన జయశ్రీ అనే విద్యార్థినికి అమరావతిలో సోమవారం రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారాలోకేష్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా జయశ్రీకి రూ.30వేల నగదుతోపాటు ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. పదోతరగతిలో జయశ్రీ 600 మార్కులకు 590 మార్కులు సాధించి మండల, జిల్లా టాపర్గా నిలిచారు. దీంతో రాష్ట్రప్రభుత్వం ప్రతిభచాటిని జయశ్రీ అనే విద్యార్థికి సన్మానం చేయడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ ఉష్ణ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. గత మూడేళ్లుగా కెజిబివి పాఠశాల విద్యార్థులు పదిలో సత్తాచాటుతున్న విషయం తెలిసిందే.

# ఘనంగా ముగిసిన పల్స్ పోలియో చుక్కలు

**నూరు శాతం పల్స్ పోలియో చుక్కలు**



**నల్లచెరువు,జూన్30.అక్షర టైమ్స్:-** విజయవంతంగా ముగిసిన జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నల్లచెరువు పిహెచ్సి పరిధిలో 3040 మంది ఐదు సంవత్సరంల లోపల పిల్లలకు కాను 3300 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి నూరు శాతం పైగా విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది అని వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మానిటరింగ్ అధికారులు అయినటువంటి డాక్టర్ అనురాధ మరియు డి పి హెచ్ ఎన్ వీరమ్మ రెండవ రోజు నల్లచెరువు ప్రధాన గ్రామంలో బసవన్న కట్ట పోలింగ్ బూత్ ను మరియు సబ్ సెంటర్ పోలింగ్ బూతులు పెద్ద ఎల్లంపల్లి పోలింగ్ బూతులు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అలేఖ్య డాక్టర్ కల్పనా సి హెచ్ ఓ రామచంద్రారెడ్డి సూపర్వైజర్లు రెడ్డమ్మ సుధాకర్ పిహెచ్ఎన్ భారతి ఫార్మసిస్ట్ జయప్రకాష్ హెల్త్ అసిస్టెంట్లు ముస్తఫా సూర్యనారాయణ రెడ్డి లక్ష్మీనారాయణ అందరూ ఎంఎల్ హెచ్పి లు మరియు సచివాలయ ఏఎన్ఎంలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామ నాయకులు ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమం నూరు శాతం పైగా విజయవంతం చేయడం జరిగింది.

# నంద్యాల జిల్లా బిజెపి ఇన్చార్జిగా పిడి పార్థసారధి



**హిందూపురం,జూన్30.అక్షర టైమ్స్:-** నంద్యాల జిల్లా బిజెపి ఇంచార్జిగా భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ఇంచార్జిగా పార్థసారధి ,పి.డి. నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఆయనను జిల్లా ఇంచార్జిగా నియమిస్తూ విజయవాడలో ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకంపై పార్టీ అగ్రనాయకత్వానికి పార్థసారథి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 25 ఏళ్లుగా బీజేపీలో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆయన, బీజేపీ యువ మోర్చా (బీజేవైఎం) నగర బాధ్యతల నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయి వరకు పలు కీలక పదవుల్లో పనిచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా, గతంలో తిరుపతి జిల్లా ఇంచార్జిగా సేవలందించిన ఆయన పనితీరును గుర్తించిన పార్టీ అధిష్ఠానం తాజాగా నంద్యాల జిల్లా బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించడంలో సహకరించిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి, జోనల్ ఇంచార్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జి.ఎం. శేఖర్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని పార్టీ అధిష్ఠానం నాపై ఉంచిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనా విధానాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాను. సిద్ధాంతాల పునాదిపై పార్టీని మరింత సంస్థాగతంగా బలోపేతం చేసి, రాష్ట్ర రాజకీయాల్లో నంద్యాల జిల్లాను కీలక శక్తిగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలందరితో సమన్వయంగా పనిచేస్తాను అన్నారు. తన నియామకానికి సహకరించిన శ్రీ సత్య సాయి జిల్లా సీనియర్ నాయకులకు, హిందూపురం నియోజకవర్గ పార్టీ శ్రేణులకు పార్థసారధి కృతజ్ఞతలు తెలిపారు.

## అనామకురాలైన వృద్ధురాలను హక్కును చేర్చుకున్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం



**అమడగూరు,జూన్30.అక్షర టైమ్స్:-** మండలం గాజులపల్లి గ్రామం కూడలిలో ఉన్నటువంటి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి.కి ఈరోజు అనగా ఉదయం 11 గంటలకు హిందూపూర్ రైల్వే పోలీస్ +.పవన్ కుమార్ కె..లక్ష్మీనారాయణ రెడ్డి. లక్ష్మి అనే వృద్ధురాలను గుంతకల్లు నుండి హిందూపూర్ వస్తున్న రైలుకు ఎక్కించి వదిలేసారని తెలియజేశారు. అదేవిధంగా లక్ష్మి అనే వృద్ధురాలకు చెవుడు , మరియు అందురాలు కూడా అందుకని లక్ష్మి కుటుంబ సభ్యులు ఆమెను వదిలించుకున్నారు. శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకరాలు అరుణ జ్యోతి మొబైల్ నెంబర్ వారికి ఎవరు ఇచ్చారని అడగగా కదిరి ఎస్సై.జ. బాలకృష్ణ.డాక్టర్ సిరి..ద్వారా ఆశ్రమ నిర్వహకురాలికి.కి తెలియజేశారు. అరుణ్ జ్యోతి.డాక్టర్ సిరి.తో మాట్లాడి హిందూపూర్ రైల్వే స్టేషన్ కి వచ్చి లక్ష్మి అనే వృద్ధురాలను శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిరి.,రైల్వే పోలీస్ సిబ్బంది, ఆమడగూరు లక్ష్మీనారాయణ (డాక్టర్), కదిరి ఎస్సై ఎ.బాలకృష్ణ పాల్గొన్నారు.

## పామిడిలో ఘనంగా రాములమ్మ దేవత తిరుణాల ఉత్సవాలు



**పామిడి,జూన్30.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని కొండూరు రోడ్డులో వెలసిన రాములమ్మ దేవత వార్షిక తిరుణాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బావసార క్షత్రియులు అమ్మవారిని పట్టు వస్త్రములు, గజమాలలతో అలంకరించి వివిధ రకాల వంటకాలను తయారుచేసి అమ్మవారికి నైవేద్యముగా సమర్పించారు. భక్తులు ఫలాలు పుష్పాలు తాంబూలాలు టెంకాయ సమర్పించి ముక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జేష్ట మాసం పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం ఈ తిరుణాల నిర్వహించడం వారి యొక్క ఆనవాయితీగా వస్తున్నది. భక్తులతో ఆలయ ప్రాంగణం అంతయూ కీటకిటలాడింది. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వైసిపి అధ్యక్షుడు గోరవ లోకనాథ్ ను పరామర్శించిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి



**గుంతకల్,జూన్30.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు గల ఈరోజు అనంతపురం జిల్లా గుంతకల్ మండలం చింతలపల్లి గ్రామం కు చెందిన వైసిపి అధ్యక్షుడు గౌరవ లోకనాథ్ ను పరామర్శించిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి విషయమేమనగా ఈరోజు లోకనాథ్ తన పని కోసం పొలం కు వెళుతున్న సమయంలో ట్రాక్టర్ లో నుంచి క్రింద పడిపోయి చేయి గాయం మరియు దెబ్బలు తగలడంతో లోకనాథ్ గుంతకల్ పట్టణంలో లైఫ్ లైన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతి రెడ్డి గౌరవ లోకనాథ్ పరామర్శించి లోకనాథ్ కి ధైర్యం చెప్పి అలాగే హాస్పిటల్ డాక్టర్ ను విచారించి లోకనాథ్ తొందరగా కోలుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కుల వివక్షతను బద్దలు కొట్టాలంటే విద్య సరైన మార్గం




**రాయదుర్గం,జూన్30.అక్షర టైమ్స్:-** రాయదుర్గం మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోమంగళవారం పౌర హక్కుల దినోత్సవం రెవెన్యూ అధికారులు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బి వెంకట రమణ పాల్గొని మాట్లాడుతూ మనకు స్వతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అయినప్పటికీ నేటికీ చాలా గ్రామాల్లో ఎస్సీ ఎస్టీలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణింపబడటం కడు శోచనీయమని రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనం నిర్మూలించడం జరిగిందని అలాగే ఆర్టికల్ 19 ప్రకారం సమాన పౌర హక్కులు ఉన్నప్పటికీ అమలులో లోపాల వల్ల చాలా గ్రామాల్లో దేవాలయాల్లో ప్రవేశం లేకపోవడం హోటల్లో వివక్షత చూపడం మొదలైనవి ఇప్పటికి కొనసాగుతూనే ఉన్నాయని ఎస్సీ ఎస్టీలకు రక్షణ కవచంలా ఉపయోగపడేటువంటి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం వచ్చి 37 సంవత్సరాల అయినప్పటికీ చాలామంది ఎస్సీ ఎస్టీ సోదరులలో చట్టం పట్ల సరైనటువంటి అవగాహన లేకపోవడం వల్ల సమాజంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చట్టాలపై అవగాహన పెంపొందించుకొని తమ హక్కులకు భంగం కలగకుండా ప్రశ్నించి హక్కులు సాధించుకునేందుకు సిద్ధం కావాలే తప్ప మరో మార్గం లేదన్నారు. సమావేశానికి రాని శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయునట్లు వెంకటరమణ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ వీఆర్వో హరి హెచ్ డబ్ల్యు ఓ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ప్రారంభమైన జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం




**గుంతకల్,జూన్30.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు వేములపాటి అజయ కుమార్ నేతృత్వంలోని 28 మంది సభ్యుల బృందం అనంతపురం పట్టణం, 7 కన్వెన్షన్ హాల్ లో ఈరోజు నుండి జులై మూడో తారీకు వరకు జనసేన పార్టీ నాయకుల నుండి దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది. పార్టీ కమిటీల్లో బాధ్యతలు తీసుకుని పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్న నాయకులు, జనసైనికుల నుండి దరఖాస్తులు సేకరించి, పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి వీటిని తీసుకెళ్లనున్నట్లు గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ తెలిపారు.కావున ఈ అద్భుతమైనటువంటి అవకాశాన్ని అంతపురం పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాల జనసేన కుటుంబ కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# పోస్టల్ డిపార్ట్మెంట్ కె ఆణిముత్యం లక్ష్మి నారాయణ పదవి విరమణ సందర్భంగా ఎస్పి





**తాడిమర్రి,జూన్30.అక్షర టైమ్స్:-** అన్ని వర్గాల ప్రజలకు అందరివాడుగా మన్ననలు పొందిన పోస్టల్ లక్ష్మీనారాయణ పదవి విరమణ కార్యక్రమం స్థానిక లక్ష్మి ఆయిల్ మిల్ నందు మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపూర్ డివిజన్ పోస్టల్ ఎస్పి రెడ్డి భాష అధ్యక్షత వహించి మాట్లాడుతూ., లక్ష్మీనారాయణ తన ఉద్యోగ బాధ్యతను గత 44 సంవత్సరాలుగా కొనసాగించడం పదవీకాలంలో అందరు అధికారుల నుంచి ప్రజల నుంచి మంచివాడుగా అందరివాడుగా గుర్తింపు పొందడం ఆయన పని నిబద్ధతకు నిదర్శనమన్నారు,పోస్టల్ డిపార్ట్మెంట్ లోని మిగతా వారందరికీ న్యాయం జరగాలంటూ అనేకసార్లు పోరాట కార్యక్రమాల్లో పాల్గొని ఈడి ఉద్యోగుల పట్ల వారి అభిమానాన్ని పొందాడన్నారు,ఏ ఎస్ పి పార్వతి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ పరంగా సమాచారం అందించగానే తన వంతు బాధ్యత నిర్వహించి ఉన్నతాధికారుల నుంచి మంచివాడుగా పేరు తెచ్చుకోవడం అటువంటి వ్యక్తి ఈరోజు మాకు అందుబాటులో లేకుండా పదవీ వివరణ చేయడం చాలా బాధాకరమైనప్పటికీ ఉద్యోగ బాధ్యతగా ప్రతి ఉద్యోగి పదవి విరమణ చేయాల్సిందేనని అన్నారు, తాడిమర్రిపోస్ట్ మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తూ వారికి కావాల్సినటువంటి పోస్టల్ పథకాలను వివరిస్తూ వారికి తన ఉద్యోగ బాధ్యతను గుర్తు చేస్తూ ఉండడం తాను గమనించానని అనేక చోట్ల పని చేసినా తాడిమర్రి లక్ష్మీనారాయణ లో మాత్రమే విశేష ప్రతిభను గుర్తించానన్నారు, ఐపీఓ రాజేష్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి ఆ అధికారులతోనూ సిబ్బందితోనూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించడంలో లక్ష్మీనారాయణ ప్రతిభ ను మెచ్చుకుంటున్నానని అన్నారు,ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ భార్య ఎల్లమ్మ తో కలిపి పూలమాలతో శాలవా తో సత్కరించరు, బహుమతులు అందజేసి లక్ష్మీనారాయణ పని తీరును అందరూ ప్రశంసించారు ఈ కార్యక్రమంలో వారి బంధువులు స్నేహితులు, ఉద్యోగులు పాల్గొన్నారు, పదవీ విరమణ చేస్తున్న లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ప్రజలకు తన బాధ్యతను నిర్వహించానని 44 సంవత్సరాల పదవీకాలంలో తాను ఎటువంటి పొరపాటు చేయలేదని గుర్తు చేశారు. ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా తనకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన పోస్ట్ మాస్టర్ శివకుమార్ కి,గ్రామ పెద్ద ఆయిల్ మిల్ బాల్ రెడ్డి మరియు రామకృష్ణారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలోదాదాపు 300మందికి పైగా పాల్గొన్నారు ఆహ్వానితులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి యాంకర్ గా మరువపల్లి బీపీఎం రామ్మోహన్ రెడ్డి వ్యవహరించడంతో సమావేశం ఉత్సాహ వాతావరణంలో జరిగింది,

# "ప్రతిష్టాత్మక 'సైబర్ డిఫెండర్' కోర్సు క్యాంప్ పూర్తి చేసిన కే టి ఎస్ విద్యార్థులు"




**రాయదుర్గం,జూన్30.అక్షర టైమ్స్:-** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సైబర్ డిఫెండర్ కోర్సు శిక్షణకు ఎంపికై, విజయవంతంగా క్యాంప్ పూర్తి చేసుకుని కాలేజీకి గర్వకారణంగా నిలిచారు. ?తమిళనాడు రాష్ట్రంలో చెన్నై నందు జూన్ 14వ తేదీ నుండి జూన్ 25వ తేదీ వరకు నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక క్యాంప్‌నకు మన '6 ఆంధ్రా బెటాలియన్' తరపున కే టి ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ఎస్ ఎం డి అలీ, అశ్విని, ఆకాష్, మరియు యశోద ఎంపికై వెళ్లడం విశేషం. నేటి డిజిటల్ యుగంలో సైబర్ భద్రతపై అత్యున్నత శిక్షణ ఇచ్చే ఈ క్యాంప్‌లో వీరు ప్రతిభ కనబరిచారు. జాతీయస్థాయి శిబిరాన్ని విజయవంతంగా ముగించుకుని కళాశాలకు తిరిగి వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి కాలేజీ ప్రిన్సిపాల్ డి. సహదేవుడు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి దేశ ప్రతిష్టాత్మక క్యాంపుల్లో పాల్గొని కాలేజీ కీర్తిని పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ఎన్సిసి సిటిఓ కిరణ్ జక్కల మాట్లాడుతూ, 6 ఆంధ్రా బెటాలియన్,కర్నూలు గ్రూపు నుంచి మన కాలేజీ విద్యార్థులు నలుగురు ఒకేసారి ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయమని, ఇది మిగతా విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుందని కొనియాడారు.?ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి. సహదేవుడు, సిటిఓ కిరణ్ జక్కలతో పాటు కళాశాల అధ్యాపక బృందం మరియు సిబ్బంది విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు.

వేడుకలా సీఎం. సహాయనిధి పంపిణీ - ఎమ్మెల్యే కాలవకు లబ్ధిదారుల కృతజ్ఞతలు

**రాయదుర్గం,జూన్30.అక్షర టైమ్స్:-** రాయదుర్గం నియోజకవర్గ కేంద్రంలో ఒక వేడుకను తలపించేలా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యు డు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి లబ్ధిదారులు, ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే పరమావధిగా సాగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం పట్టణంలో కోలాహలాన్ని నింపింది. ఇది వందలాది నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్ప కార్యక్రమంగా సాగింది. రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో? ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు 73మంది లబ్ధిదారులకు రూ.34.93లక్షల విలువైన చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ రెండేళ్లలో 480 మందికి రూ.2.99కోట్ల మేరసాయం అందించామన్నారు. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం కావడంతో ఇక్కడ పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా వైద్య అవసరాల కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సి రావడం, చికిత్స ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలు అప్పుల బారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వివరించారు. పేదలకు ఆర్థిక సాయం వెనక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానవీయ కోణాన్ని ప్రశంసించారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదన్నదే ముఖ్యమంత్రి దృఢ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక సంజీవనిలా మారిందని కొనియాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ముఖ్యమంత్రి అత్యంత ఉదారతతో స్పందిస్తూ రికార్డు స్థాయిలో నిధులను మంజూరు చేయడం వారి ప్రజా రంజక పాలనకు అద్దం పడుతోందని వివరించారు. వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతంపై ముఖ్యమంత్రికి ప్రత్యేక అభిమానం ఉన్నందునే ఇంత భారీ స్థాయిలో పేదలకు ఆర్థిక సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో ఏ పేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా స్పందిస్తూ... బాధితుల దరఖాస్తులను తానే స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయ పరుస్తున్నట్లు తెలిపారు. దాని వల్లే రికార్డు స్థాయిలో త్వరితగతిన బాధితులకు చెక్కులు మంజూరు అవుతున్నాయన్నారు. ప్రజాక్షేమమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలను తీర్చుతునందుకు ఎంతో ఆనందంగా, గర్వకారణమని ఉందని హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఆనందోత్సాహాలుచెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు చాటుకున్నారు. ఆపత్కాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రికి, దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేయించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామంటూ భావోద్వేగానికి లోనయ్యారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చడంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చూపిస్తున్న చొరవ, చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కురుబ హనుమంతు, కాదలూరు మోహన్ రెడ్డి, కాలువ సన్నన్న, వన్నారెడ్డి, కురుబ మల్లెన్న ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, కార్పొరేషన్ డైరెక్టరులు ఉప్పర ఆనంద్, పోరాళ్ల పురుషోత్తం, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ టశీకసాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, ప్రశాంతి, వేణు,గుద్దిటి లోకేష్, ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, సుదర్శన్, రమేష్, కరెన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను అధికారపార్టీ దుర్వినియోగం



### ఎస్ఐఆర్ ప్రోగ్రామును టిడిపి నాయకులు అపవిత్రం చేసారు

**పామిడి/గార్లదిన్నె,జూన్30.అక్షర టైమ్స్:-** రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంను అధికార పార్టీ టిడిపి నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం అపవిత్రం చేస్తున్నారని శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ తీవ్రంగా ఖండించారు.గార్లదిన్నె మండలంలో ఎస్ ఐ ఆర్ ప్రోగ్రాంలో జరుగుతున్న అవకతవకలపై మండల ఎమ్మార్వోకు మంగళవారం నాయకులు,కార్యకర్తలతో కలసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ మాట్లాడుతూ




ఎన్ఐఆర్ కార్యక్రమం నియోజకవర్గవ్యాప్తంగా అనేక అవకతవకలు జరుగుతున్నాయని, అధికార పార్టీ నేతలు నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్నారని,ముఖ్యంగా గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో బీఎల్వో లేకుండానే తెలుగుదేశంపార్టీ నాయకులు ఎన్యుమరేషన్ ఫారాలను ప్రజలకు పంపిణీ చేయడం అత్యంత తీవ్రమైన ఉల్లంఘనని,ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను పూర్తిగా కాలరాస్తూ అధికార పార్టీ నాయకులే ఎన్నికల ప్రక్రియను తమ చేతుల్లోకి తీసుకోవడం దారుణమన్నారు.బీఎల్వోలకు మాత్రమే ఉన్న అధికారాన్ని టిడిపి నాయకులు ఏహక్కుతో ఈ ప్రోగ్రాంను వినియోగిస్తున్నారని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించే ధైర్యం హక్కు వీరికి ఎక్కడి నుంచి వచ్చిందని,దీనిపై ప్రభుత్వం,జిల్లాఅధికారులు వెంటనే సమాధానం చెప్పాలన్నారు.ఈఅక్రమాలపై గార్లదిన్నె మండల ఎమ్మార్వో కార్యాలయంలో అధికారికంగా ఫిర్యాదు చేశారు.వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఎన్నికల ప్రక్రియలో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేసారు.అధికార పార్టీకి ఓటర్ల జాబితాలను తారుమారు చేయాలని, ప్రజల ఓటు హక్కును దోచుకోవాలని చేసే ప్రతి కుట్రను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుంది. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మా పార్టీ అప్రమత్తంగా ఉంటుందన్నారు.ఎన్నికల సంఘం కూడా ఈవ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే ప్రజలకు ఎన్నికల వ్యవస్థపై నమ్మకం పోతుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి అధికారిపై ఉంది.ప్రజల ఓటు హక్కుపై ఎవరైనా కుట్రలుచేస్తే సహించేది లేదు. అక్రమాలు చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై నారాయణరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సరిబాల ప్రతాపరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, నాయకులు సుధాకర్ రెడ్డి, కల్లూరు ప్రసాద్, బచ్చలన్న, జేసీ నారాయణ , నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు ఓబరెడ్డి, మండల బూత్ కమిటీ అధ్యక్షులు సుంకిరెడ్డి, శ్రీనాథరెడ్డి, తాతిరెడ్డి, దేవా, రామాంజనేయులు, గాంధీ, జగన్, బండి శ్రీనివాసులు, వెంకట రాముడు, షారుణ్, నాగార్జున కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## (SIR)ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజరి కాజా, వలి భాష




**గుంతకల్,జూన్30.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణంలో గల 22వ వార్డు నందు పాల్గొన్న ఎక్స్ మైనారిటీ అధ్యక్షులు గుజరి కాజా మరియు వలి భాష మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఆదేశాల మేరకు ఈరోజు అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం నియోజక వర్గం 22 వ వార్డ్ నందు ఆదేశాల మేరకు 22 వ వార్డ్లో 59 మరియు 60 పోలింగ్ బూత్లోనందు (SIR) ఎస్ ఐ ఆర్ ప్రొగ్రాంలో బాగంగా ఈదురు (దీూా) సాయి కృపా / వర లక్ష్మి మేడంలు ఇంటిటా మరియు కొన్ని సెంట్రల్ ఓటర్లు ఫోరంలు 6/7/8 వార్డులోని ప్రజలకు ఇవ్వడం జరిగింది వారితో పాటు 22 వ వార్డ్ ఇంచార్జ్ ఎక్స్ కౌన్సిలర్, గుంతకల్ పట్టణ ఉపాధ్యక్షురాలు గుత్తి యాస్మిన్, షైక్ సైఫుల్లా,బోయ సురేష్ , ఎక్స్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు గుజిరి మహమ్మద్ ఖాజా , కె వలి భాష , వి.రహంతుల్లా,అజీమ్ ,సోహైల్ , జాకీర్ ,నబీ,మరియు ప్రజలు పాల్గొన్నారు..

# ఏమిటి దౌర్భాగ్యం వైరల్ ఫీవర్ తో అల్లాడుతున్న వైసిపి కుటుంబం



**రాయదుర్గం,జూన్30.అక్షర టైమ్స్:-** రాయదుర్గం పట్టణంలో 19వ వార్డు లో మాజీ కౌన్సిలర్ శారదమ్మ ఇంటి ముందున్న ప్రధాన కాలువ మురుగు నీటి తో ముందుకు వెళ్లలేక చెత్తాచెదారంతో నిండి దాదాపుగా నెల రోజుల నుండి శుభ్రం చేయక దాదాపుగా ఎనిమిది మంది పిల్లలు పెద్దలు ఆ కుటుంబం అంతా విష జ్వరాలతో తల్లడిల్లిపోతున్నాయి. ఎనిమిది మంది కుటుంబ సభ్యులు విష జ్వరంతో బాధపడుతూ డాక్టర్ సత్యనారాయణ దగ్గర చికిత్స పొందుతున్నట్లు మరియు బి టి పి లేఔట్ లో ఉన్న హెల్త్ సెంటర్లో చికిత్స పొందుతున్నా ఆ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపుగా నెల రోజులుగా కాలువలు శుభ్రం చేయండి అని సానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర కు మరియు మేస్త్రీ రంగప్పకు కాలువ శుభ్రం చేయండి అని తెలుపగా నేడు రేపు అంటూ కాలయాపన చేశారు. ఇంటి ముందున్న మురుగునీటిపై దోమలు విపరీతంగా పెరిగి ఆ కుటుంబాన్ని చుట్టేసాయి. ఇదేమి వింత ధోరణి గతంలో ఎన్నడూ చూడలేని విధంగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మేస్త్రి రంగప్ప ఇంటి ముందు ఉన్న కాలువను శుభ్రం చేపిస్తుండగా నేను వార్డు ఇంచార్జ్ నాగరాజు నేను చెప్పిన చోటే పనులు చేయాలని రంగప్పను దుర్భాషలాడుతూ ఆ ఇంటి ముందు ఎవరు శుభ్రం చెయ్యాలని చెప్పారని మున్సిపల్ వర్కర్ పనిచేస్తుండగా వైసిపి వాళ్ళు ఇంట్లో చాకిరీ చేస్తున్నారని అబద్ధపు నాటకలాడి కమిషనర్ దివాకర్ రెడ్డికి ఫోటోలు తీసి పంపించడం జరిగినది. ఆ ఫోటోలు కాలవ పక్కన శుభ్రం చేస్తున్న ఫోటోలు కమిషనర్ గాని సానిటరీ ఇన్స్పెక్టర్ గాని కనీసం ఆ ఫోటోలో ఉన్నది నిజమా కాదా అని కూడా పరిశీలించక మీ న్నకుండిపోయారు. కావున మున్సిపల్ కమి షనర్ వెంటనే స్పందించి ఆ ప్రాంతాన్ని పరిశీలించి పూడిక తీయించి శుభ్రం చేయించాలని వారు కోరారు

# సీనియర్ జర్నలిస్టుకు గౌరవ సత్కారం



**పామిడి,జూన్30.అక్షర టైమ్స్:-** పామిడి మండలంలోని గజరాంపల్లిలో సీనియర్ జర్నలిస్టు, పలు దేవాలయాల నిత్య సేవకుడు కొత్తూరు నారాయణమూర్తికి, ఆయన సతీమణి చంద్రకళకు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆ గ్రామంలోని దళితవాడలో నిర్వహించిన సుంకులమ్మ దేవత వార్షికోత్సవ కార్యక్రమాల సందర్భంగా మంగళవారం ఆ దేవాలయ పూజారి సుధాకర్ దంపతులు నారాయణమూర్తికి శాలువా కప్పి, ఆయన భార్య చంద్రకళకు కొత్తచీర, ఒడిబియ్యం, పసుపు కుంకుమ, తాంబూలంతో ఘనంగా సత్కారం చేసిసాగనంపారు. ఈదంపతులను దళితవాడ వాసులు ఆశీర్వదించి అభినందించారు.

## మిషన్ వాత్సల్య పథకం ద్వారా స్పాన్సర్షిప్ ద్వారా ఆర్థిక సహాయం పొందండి: ఇన్చార్జి సిడిపిఓ శైలజ



**ధర్మవరం,జూన్30.అక్షర టైమ్స్:-** మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగమైన మిషన్ వాసల్య పథకమును సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ సిడిపిఓ శైలజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మిషన్ వాత్సల్య పథకం ద్వారా- తల్లిదండ్రులు ఇద్దరులేని పిల్లలకు, పాక్షిక అనాధలు అనగా తల్లి గాని తండ్రి గాని హెచ్ఐవి వ్యాధి ద్వారా మరణించిన పిల్లలకు. తల్లి గాని తండ్రి గాని చనిపోయిన పిల్లలు బుద్ధిమాందత డిజిబిలిటీ ఉన్న పిల్లలు, - తల్లి గాని తండ్రి గాని చనిపోయి ఆర్థికంగా ఇబ్బంది పడుతూ పోషించలేని స్థితిలో ఉన్న పిల్లలు కు కేంద్ర ప్రభుత్వం వీరికి నెలకు =ం. 4000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. కేంద్రం నుంచి బడ్జెట్ వచ్చిన పిదప గౌరవ కలెక్టర్ కమిటీ ఆమోదాన్ని పంపడం తద్వారా వారి ఆమోదం తర్వాత వీరి యొక్క బ్యాంక్ అకౌంట్లకు నేరుగా ఈ ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది అని తెలిపారు. పైన తెలిపిన పిల్లలకు సంబంధించి ముఖ్యంగా తల్లిదండ్రులు ఇద్దరి లేని వాళ్ళకి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఆ విధంగా అప్లికేషన్ ని ఫిల్ అప్ చేసి ఆ పరిధిలోని అంగన్వాడీ టీచర్ ఆ పరిధిలోని మహిళా పోలీస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ , సిడిపిఓ సర్టిఫై చేసి , అన్ని సర్టిఫికెట్లను ఎలిజిబులిటీ చూసి ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయానికి పంపుతామని వారు తెలియజేశారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరమునకు విశేష స్పందన..

### స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్,డాక్టర్ సోనియా



**ధర్మవరం,జూన్30.అక్షర టైమ్స్:-** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయిబాబా గుడి పక్కన గల స్పందన హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య శిబిరములకు విశేష స్పందన రావడం జరిగిందని స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరంలో డాక్టర్ భవిష్య రెడ్డి వైద్య చికిత్సలను అందించి, సంతానం కావడానికి గల సలహాలు సూచనలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం భార్యాభర్తల కలయిక, ఇతరత్రా విషయాలపై వారు అడిగి తెలుసుకున్నారు. సంతానం కాకపోవడానికి ఎన్నో కారణాలు ఉంటాయని, ఆ కారణాలను విశ్లేషించి తగిన వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందని వారు తెలిపారు. పిల్లలు కలగడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? తదితర విషయాలను తెలుపుతూ తగిన సూచనలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరానికి 62 మంది దంపతులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు కరణం గురురాజరావు



**హిందూపురం,జూన్30.అక్షర టైమ్స్:-** పరిగి మండలశీ లోని మోద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఆంగ్లం ఉపాధ్యాయులు గా విధులు నిర్వర్తిస్తూ కరణం గురురాజారావు మంగళవారం పదవీ విరమణ పొందారు. ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు గా వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏపీటీ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, పూర్వపు రాష్ట్ర అధ్యక్షులు రఘురామిరెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ముత్యాలప్ప,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు,చంద్ర రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి, పూర్వపు కౌన్సిలర్స్ శివన్న, రవిశేఖర్, మండల శాఖ అధ్యక్షులు కృష్ణా నాయక్, రమేష్, ఆడిట్ కమిటీ నారాయణస్వామి,సాయిరాం నాయక్, ఆనందరాజు,ప్రసాద్, హరికుమార్ రామిరెడ్డి,మల్లికార్జున, నారాయణ స్వామి,ఫణీంద్ర, విజయ్ కుమార్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని విట్టాపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉద్యోగ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు రహంతుల్లా ఆత్మీయ సమావేశంలో మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీదేవి, శేషాచలం పాఠశాల ఉపాధ్యాయులు గణేష్,గంగరాజు, వెంకటేష్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోడూరు శ్రీనివాసులు, కృష్ణా నాయక్,రవిశేఖర్, రమేష్, మారుతి ,మహేశేష్, బాబు మండల ఉపాధ్యాయులు గ్రామపెద్దలు , విద్యార్థుల తల్లితండ్రులు గా సన్మానిశేచారు.

# వేడుకలా సీఎం. సహాయనిధి పంపిణీ ఎమ్మెల్యే కాలవకు లబ్ధిదారుల కృతజ్ఞతలు





**రాయదుర్గం,జూన్30.అక్షర టైమ్స్:-** రాయదుర్గం నియోజకవర్గ కేంద్రంలో ఒక వేడుకను తలపించేలా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యు డు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుండి లబ్ధిదారులు, ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే పరమావధిగా సాగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం పట్టణంలో కోలాహలాన్ని నింపింది. ఇది వందలాది నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపిన గొప్ప కార్యక్రమంగా సాగింది. రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణమండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో? ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు 73మంది లబ్ధిదారులకు రూ. 34.93లక్షల విలువైన చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఈ రెండేళ్లలో 480 మందికి రూ. 2.99కోట్ల మేరసాయం అందించామన్నారు. రాయదుర్గం వెనుకబడిన ప్రాంతం కావడంతో ఇక్కడ పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా వైద్య అవసరాల కోసం పెద్ద పట్టణాలకు వెళ్లాల్సి రావడం, చికిత్స ఖర్చులు భరించలేక అనేక కుటుంబాలు అప్పుల బారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వివరించారు. పేదలకు ఆర్థిక సాయం వెనక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానవీయ కోణాన్ని ప్రశంసించారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ వైద్యానికి దూరం కాకూడదన్నదే ముఖ్యమంత్రి దృఢ సంకల్పమని ఆయన పేర్కొన్నారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ, ఆర్థిక స్థోమత లేక కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక సంజీవనిలా మారిందని కొనియాడారు. ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా ముఖ్యమంత్రి అత్యంత ఉదారతతో స్పందిస్తూ రికార్డు స్థాయిలో నిధులను మంజూరు చేయడం వారి ప్రజా రంజక పాలనకు అద్దం పడుతోందని వివరించారు. వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతంపై ముఖ్యమంత్రికి ప్రత్యేక అభిమానం ఉన్నందునే ఇంత భారీ స్థాయిలో పేదలకు ఆర్థిక సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో ఏ పేద కుటుంబానికి ఏ కష్టం వచ్చినా స్పందిస్తూ... బాధితుల దరఖాస్తులను తానే స్వయంగా ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయ పరుస్తున్నట్లు తెలిపారు. దాని వల్లే రికార్డు స్థాయిలో త్వరితగతిన బాధితులకు చెక్కులు మంజూరు అవుతున్నాయన్నారు. ప్రజాక్షేమమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి కష్టాలను తీర్చుతునందుకు ఎంతో ఆనందంగా, గర్వకారణమని ఉందని హర్షం వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఆనందోత్సాహాలుచెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు చాటుకున్నారు. ఆపత్కాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రికి, దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేయించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకి తాము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామంటూ భావోద్వేగానికి లోనయ్యారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చడంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చూపిస్తున్న చొరవ, చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కురుబ హనుమంతు, కాదలూరు మోహన్ రెడ్డి, కాలువ సన్నన్న, వన్నారెడ్డి, కురుబ మల్లెన్న ,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, కార్పొరేషన్ డైరెక్టరులు ఉప్పర ఆనంద్, పోరాళ్ల పురుషోత్తం, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ టశికసాల హనుమంతు, మాజీ కౌన్సిలర్లు బండి భారతి, ప్రశాంతి, వేణు,గుద్దిటి లోకేష్, ఎంపీటీసీలు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, సుదర్శన్, రమేష్, కరెన్న, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

### విద్యుత్ శాఖ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

### వడ్డుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్దకు రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ

### ప్రాధాన్యత వారిగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందుతాయన్న సునీత



**అనంతపురం,జూన్30.అక్షర టైమ్స్:-** వ్యవసాయానికి ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. ఆత్మకూరు మండల పరిధిలోని వడ్డుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులకు ఆమె విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. రైతులు ట్రాన్స్ ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. వారికి ఇటీవల మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో సబ్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు ధ్రువీకరణ పత్రాలతో పాటు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కోసం చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దరఖాస్తు చేసుకుని సంవత్సరాలు గడుస్తున్నా.. మంజూరు కాకపోవడంతో పంటల సాగు నిలిచిపోయిందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులను కలిసి రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా స్తంభాలు, వైర్, ఇతర సామాగ్రి వచ్చేలా చూస్తున్నామన్నారు. ఈ రెండేళ్లలోనే 4విద్యుత్ సబ్ స్టేషన్లు తీసుకుని రావడంతో పాటు రికార్డ్ స్థాయిలో ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించామన్నారు. పంటలు సాగు చేసే రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకరించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై సమీక్ష సమావేశం..

### ధర్మవరం శాసనసభ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ.వెంకటేశు




**ధర్మవరం,జూన్30.అక్షర టైమ్స్:-** పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలోధర్మవరం శాసనసభ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్--2026) అమలుపై గుర్తింపు పొందిన , నమోదిత రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ యొక్క ఉద్దేశ్యం, ప్రాముఖ్యత కార్యాచరణ షెడ్యూల్ను వివరించడం జరిగిందన్నారు. ఇంటింటి ధృవీకరణ కార్యక్రమం, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, క్లెయిమ్లు , అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిష్కారం, తుది ఓటరు జాబితా ప్రచురణ తదితర కార్యక్రమాల గురించి వివరించారు. విజయవంతంగా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన మరియు నమోదిత రాజకీయ పార్టీలు, వారి బూత్ లెవల్ ఏజెంట్లు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలకు సమగ్రంగా నివృత్తి చేసి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.సమావేశం అనంతరం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పోలింగ్ స్టేషన్ నెంబర్లు 230, 233 ,286 పరిధిలో జరుగుతున్న ఇంటింటి ధృవీకరణ కార్యక్రమాన్ని, అలాగే ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ కమిషనర్ వెంకట రమణయ్య, తహశీల్దార్ ధర్మవరం దేవ రాజ్, తహశీల్దార్ తాడిమర్రి రెడ్డి లక్ష్మీ, తహశీల్దార్ బత్తలపల్లి స్వర్ణ లత, తహశీల్దార్ ముదిగుబ్బ మహేశ్వర్ రెడ్డి ఎన్నికల సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# భగత్సింగ్ నగర్లో అభివృద్ధి పరుగులు

### కాంక్రీట్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ మల్లికార్జున






**తాడిపత్రి,జూన్30.అక్షర టైమ్స్:-** భగత్సింగ్ నగర్లో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కాంక్రీట్ రోడ్డు లేని వీధి కనిపించని కాలనీ గా భగత్ సింగ్ నగర్ రూపుదిద్దుకుంటోంది. కాలనీలో వేగంగా సాగుతున్న కాంక్రీట్ రోడ్డు పనులన మాజీ కౌన్సిలర్ మల్లికార్జున స్వయంగా పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే అష్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ఉన్నంత వరకు భగత్సింగ్ నగర్లో మౌలిక వసతుల కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదన్నారు. ఆ సమస్యలను గుర్తించి, అప్పటికప్పుడే వీలైనంత త్వరగా పరిష్కారానికి జేసీ కుటుంబం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ప్రతి వీధి ప్రాంతం కాంక్రీట్ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థతో కొత్త రూపును సంతరించుకుందన్నారు. ఈ డ్రైనేజీ వ్యవస్థ ను రక్షించు కోవాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని కల్పించడమే జేసీ కుటుంబ లక్ష్యం అన్నారు.నియోజక వర్గం లోని ప్రతి కాలనీ సమానంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో జేసీ కుటుంబం నిరంతరం పనిచేస్తుందని వివరించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తాడిపత్రిని అన్ని రంగాల్లో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మా కృషి కొనసాగుతుంది" అని తెలిపారు. తాడిపత్రి అభివృద్ధి అంటే జేసీ కుటుంబమే అనే నమ్మకం ప్రజల్లో రోజురోజుకూ బలపడుతోందన్నారు. ఇచ్చిన హామీలను ఆచరణలో చూపిస్తూ కాలనీల రూపురేఖలను మార్చే నాయకత్వం జేసీ కుటుంబానిదేనని, భవిష్యత్తులో తాడిపత్రి మరింత అభివృద్ధి చెందాలంటే ఇదే నాయకత్వంతోనే సాధ్యపడుతుందని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.

# ఈదేశం మతమార్పిడితో కాదు సనాతన ధర్మం మీద నిలబడింది జోజోడే కుమార్



**పామిడి,జూన్30.అక్షర టైమ్స్:-** సువిశాలమైన భారతదేశం ముస్లిం క్రైస్తవ హిందువులది కాదు ఈ దేశం భారతీయులదని, బలవంతంగా మతమార్పిడికి ప్రోత్సహిస్తున్న మత బోధకులు తెలుసుకోవాలని ఏరువాక పౌర్ణమి సందర్భంగా రుక్మిణి పాండురంగస్వామి దేవాలయ యువజన సమైక్య, మరియు రాష్ట్రీయ సేవ సంఘం (ఆర్ఎస్ఎస్) సీనియర్ మండల నాయకులు జోజోడే కుమార్ పేర్కొన్నారు. ఒక మతానికి, కులానికి చెందినది కాదు ఈనేల యొక్క సంస్కృతి నాగరికత సనాతన ధర్మం మీద నిలబడిందన్న విషయం మత ద్రోహులు గుర్తుంచుకోవాలన్నారు. భారతీయ సోదరులారా వేపచెట్టు మొదలు నరికితే కొమ్మలు ఎండిపోతాయి అలాగే మన ఈసంస్కృతి దెబ్బతింటే మన దేశానికి నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. కావున ఈసంస్కృతిని మనమందరం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మత దుష్టశక్తులు నిరంతరం దేశం సంస్కృతిని నాశనం చేయుటకు ప్రయత్నిస్తూనే ఉన్నాయి కాబట్టి హిందువునిగా భయంతో కాకుండా బాధ్యతగా బ్రతుకు నీఇంటిదీపం ఆరనీకు నీధర్మాన్ని నువ్వు వదలకు ధర్మం ఉంటే దేశం ఉంటుంది, దేశం ఉంటే మనమంతా సుభిక్షితంగా ఉంటాం, కావున భారతీయులారా మన దేవాలయాలు, సాంప్రదాయాలు, సంస్కృతి, భక్తి, పూజలు, మరవకుండ ఎల్లప్పుడు కొనసాగించండి గుర్తుంచుకోవాలని ఆయన వ్యక్తపరిచారు.